RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్‌లో తాగుబోతు డ్రైవర్ బీభత్సం: ముగ్గురు యువకుల దుర్మరణం 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 80 | ఏప్రిల్ 09 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 80 | April 09 Thursday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## సమాజాభివృద్ధికి చేసే వ్యయాన్ని భాగస్వామ్యంగా చూడండి

### సీఎస్ఆర్ నిధులపై కార్పొరేట్ సంస్థలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్ జనసంఘర్షణ :** సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ కంపెనీలు చేసే ఖర్చును కేవలం వ్యయంగా కాకుండా, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యంగా పరిగణించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. బుధవారం సచివాలయంలో వివిధ ప్రముఖ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీలు సీఎస్ఆర్ కింద వెచ్చించే ప్రతి రూపాయి వంద శాతం సత్ఫలితాలను ఇచ్చేలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం, జలవనరుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. ముఖ్యంగా విద్యపై చేసే ఖర్చును భవిష్యత్ తరాల కోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థలు చేతులు కలపాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 44 శాతం

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణకు రెండు కొత్త విమానాశ్రయాలు

### వరంగల్, ఆదిలాబాద్‌లలో త్వరలోనే పనులు ప్రారంభం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ** తెలంగాణ రాష్ట్రంలో విమానయాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో రెండు కొత్త విమానాశ్రయాలను నిర్మించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వరంగల్ మరియు ఆదిలాబాద్ జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించిన ఆయన, రాబోయే మూడు నెలల్లోనే వరంగల్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలిపారు. సుమారు 430 ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే పెద్ద విమానాలు (ఎయిర్ బస్) కూడా రాకపోకలు సాగించేలా

➤ మిగతా 2వ పేజిలో..

## ఏసీబీ వలలో శంషాబాద్ సీఐ, ఎస్సై

### రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైనం

**హైదరాబాద్ జనసంఘర్షణ :** తెలంగాణలో అవినీతి అధికారుల గుట్టును రట్టు చేస్తున్న ఏసీబీ అధికారులు తాజాగా శంషాబాద్ పరిధిలో ఇద్దరు పోలీస్ అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీస్ అవుట్ పోస్టులో సీఐగా విధులు నిర్వహిస్తున్న యు.కె. సిద్ధేశ్వర్, ఎస్సై సంపతి కనకయ్య ఓ కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. వివరాల్లోకి వెళ్తే.. విమానాశ్రయ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక కేసులో చార్జిషీట్ దాఖలు చేయకుండా, నిందితులను అరెస్టు చేయకుండా తప్పించేందుకు ఈ ఇద్దరు అధికారులు బాధితుడి నుంచి రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు

➤ మిగతా 2వ పేజిలో..

## రైతులకు భారీ ఊరట, మౌలిక వసతులకు పెద్దపీట

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో దేశాభివృద్ధికి సంబంధించి ఐదు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వ్యవసాయ రంగం నుంచి మౌలిక సదుపాయాల వరకు పలు రంగాలకు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాబోయే 2026 ఖరీఫ్ సీజన్ కోసం ఎరువులపై 'న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ' (చీదీూ) కింద రూ. 41,533.81 కోట్లను

➤ మిగతా 2వ పేజిలో..

## పసిడి ప్రియులకు షాక్

### భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు



**హైదరాబాద్ జనసంఘర్షణ** అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో పసిడి ధరలు మరోమారు ఆకాశాన్నంటాయి. గడిచిన 24 గంటల్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. బుధవారం నాటి ట్రేడింగ్‌లో ఒక్క తులం (10 గ్రాములు) బంగారం ధరపై సుమారు 4 వేల రూపాయల వరకు పెరగడం గమనార్హం. హైదరాబాద్ మార్కెట్ వివరాల ప్రకారం, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాముల ధర నిన్నటితో పోలిస్తే రూ.3,980 పెరిగి రూ.1,53,820కి చేరుకుంది. అదేవిధంగా, ఆభరణాల తయారీలో ఎక్కువగా వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై

➤ మిగతా 2వ పేజిలో..

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు

### పది నిమిషాల్లో 100 ఎయిర్ స్ట్రైక్స్‌తో విధ్వంసం

**న్యూఢిల్లీ జనసంఘర్షణ** లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం ఊహించని రీతిలో విరుచుకుపడింది. కేవలం పది నిమిషాల వ్యవధిలోనే వివిధ ప్రాంతాలపై సుమారు 100 వైమానిక దాడులు (ఎయిర్ స్ట్రైక్స్) చేసి బీభత్సం సృష్టించింది. ఈ భీకర దాడుల్లో వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని అక్కడి స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ దాడుల వల్ల క్షతగాత్రుల సంఖ్య భారీగా పెరగడంతో లెబనాన్‌లోని ఆసుపత్రులన్నీ నిండిపోయాయని, రెడ్ క్రాస్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నారని ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ఈ ఘటనలో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ కూడా మరణించినట్లు సమాచారం. బీరుట్‌తో పాటు పలు కీలక ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది.

➤ మిగతా 2వ పేజిలో..

## వడ్డీ రేట్లలో మార్పు లేదు

- రెపో రేటును 5.25 శాతంగానే ఉంచిన ఆర్బీఐ




**ముంబై జనసంఘర్షణ :** దేశీయ ద్రవ్యోల్బణ పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను వరుసగా రెండోసారి కూడా యథాతథంగా ఉంచాలని నిర్ణయించింది. బుధవారం జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. తాజా నిర్ణయం ప్రకారం రెపో రేటు ఎటువంటి మార్పు లేకుండా 5.25 శాతం వద్దే కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలో కూడా కేంద్ర బ్యాంకు వడ్డీ రేట్లను

➤ మిగతా 2వ పేజిలో..

# సమాజాభివృద్ధికి చేసే వ్యయాన్ని భాగస్వామ్యంగా చూడండి

**మొదటిపేజీ తరువాయి..** మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని, వారికి నాణ్యమైన విద్యనందించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున, తమ నిధుల్లో ఎక్కువ భాగం ఆయా ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. సీఎస్‌ఆర్ నిధుల సమన్వయం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించిందని, కంపెనీలు వారితో సంప్రదింపులు జరిపి తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, నైపుణ్య శిక్షణ, అడవుల సంరక్షణ లేదా వారసత్వ కట్టడాల పరిరక్షణ వంటి రంగాలను ఎంచుకోవచ్చని సీఎం వివరించారు. ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించిన రహేజా గ్రూప్ (రూ. 50 కోట్లు), రాంకీ గ్రూప్ (రూ. 50 కోట్లు), యశోద ఫౌండేషన్ (రూ. 10 కోట్లు) విద్యాభివృద్ధికి నిధులు ప్రకటించగా, వారికి సీఎం అభినందనలు తెలిపారు. సీఎస్‌ఆర్ నిధుల విషయంలో ప్రభుత్వం ఇలాంటి చొరవ చూపడం ఇదే మొదటిసారి అని కార్పొరేట్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెండు కొత్త విమానాశ్రయాలు

**మొదటిపేజీ తరువాయి..** వరంగల్ విమానాశ్రయాన్ని తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ విషయానికి వస్తే, అక్కడ రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న 360 ఎకరాల స్థలంలో కొత్త విమానాశ్రయం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిపిన చర్చల అనంతరం, ఈ ఎయిర్‌పోర్టును రక్షణ అవసరాలతో పాటు పౌర విమానయాన సేవలకు (సివిల్ టెర్మినల్) కూడా వినియోగించుకునేలా ఒప్పందం కుదిరిందని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీన అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి తుది నివేదికను సమర్పించనుంది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఆదిలాబాద్‌లో ఎయిర్ స్ట్రిప్ ఏర్పాటు చేయాలన్నది దీర్ఘకాలిక డిమాండ్ అని, దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ రెండు విమానాశ్రయాల ఏర్పాటుతో తెలంగాణలో రవాణా వ్యవస్థ మెరుగుపడటమే కాకుండా, స్థానికంగా ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసినట్లవుతుందని కేంద్రం భావిస్తోంది.

# ఏసీబీ వలలో శంషాబాద్ సీఐ, ఎస్సై

**మొదటిపేజీ తరువాయి..** దాడి చేసి వారిని పట్టుకున్నారు. లంచం డబ్బును స్వాధీనం చేసుకున్న అధికారులు, సీఐ మరియు ఎస్సైలను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కాగా, అదే రోజు ఉదయం మహబూబాబాద్ జిల్లా గూడూరులో ఒక ఎంఈవో మరియు స్కూల్ అసిస్టెంట్ కూడా లంచం తీసుకుంటూ పట్టుబడటంతో, రాష్ట్రవ్యాప్తంగా అవినీతి అధికారులపై ఏసీబీ పంజా విసరడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం అవినీతిపై కఠినంగా వ్యవహరిస్తున్నా, కొందరు అధికారులు బరితెగించి లంచాలకు పాల్పడటం గమనార్హం.

# పసిడి ప్రియులకు షాక్

**మొదటిపేజీ తరువాయి..** రూ.3,650 పెరిగి రూ.1,41,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,990 మేర పెరిగి రూ.1,15,370కి చేరింది.కేవలం బంగారం మాత్రమే కాకుండా, వెండి ధరలు కూడా భారీగానే పెరిగాయి. కిలో వెండి ధరపై ఏకంగా 10 వేల రూపాయల పెరుగుదల కనిపించడంతో, ప్రస్తుతం మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,65,000 మార్కును తాకింది. 100 గ్రాముల వెండి ధర కూడా రూ.1,000 పెరిగి రూ.26,500 వద్ద కొనసాగుతోంది. పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు తాత్కాలికంగా తగ్గుముఖం పట్టినప్పటికీ, మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడం వల్ల మదుపర్లు బంగారం వైపు మొగ్గు చూపడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు

**మొదటిపేజీ తరువాయి..** తమ దేశంపై దాడులకు వ్యూహాలు రచించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలను, మౌలిక సదుపాయాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే, ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని పాకిస్థాన్ వంటి మధ్యవర్తిత్వ దేశాలు చెబుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ దాడులు కొనసాగించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలపై మరియు తాజా సీజ్‌ఫైర్ ఒప్పందంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై హెజ్‌బొల్లా నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన రాలేదు.

# రైతులకు భారీ ఊరట, మౌలిక వసతులకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి..** కేటాయించారు. ఇది గత ఖరీఫ్ సీజన్ (2025) బడ్జెట్ కంటే సుమారు రూ. 4,313 కోట్లు అధికం. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయ రైతులకు భారం పడకుండా సబ్సిడీ రేట్లకే ఎరువులను అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు జైపూర్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సుమారు రూ. 13,038 కోట్ల అంచనా వ్యయంతో ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకు 41 కిలోమీటర్ల మేర నార్త్-సౌత్ కారిడార్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో మొత్తం 36 స్టేషన్లు ఉంటాయి.

రాజస్థాన్ రిఫైనరీ పనులకు నిధుల పెంపు

రాజస్థాన్‌లోని పచ్‌పద్ర (బలోత్రా జిల్లా) వద్ద నిర్మిస్తున్న హెచ్‌పీసీఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ ప్రాజెక్టు వ్యయాన్ని సవరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ. 79,459 కోట్లకు పెంచడంతో పాటు, హెచ్‌పీసీఎల్ ద్వారా అదనపు పెట్టుబడులకు అనుమతి ఇచ్చింది. ఈ రిఫైనరీ జూలై 1, 2026 నాటికి కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.

అరుణాచల్ ప్రదేశ్‌లో భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులు

ఈశాన్య రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని పెంచే దిశగా అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది:

కమల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్: కమ్లే, క్రా దాది మరియు కురుంగ్ కుమే జిల్లాల్లో రూ. 26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఇది సుమారు 96 నెలల్లో పూర్తి కానుంది.

కళాయి-2 హైడ్రో ప్రాజెక్ట్: అంజావ్ జిల్లాలోని లోహిత్ నదిపై 1200 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టుకు రూ. 14,105.83 కోట్లు కేటాయించారు.

# వడ్డీ రేట్లలో మార్పు లేదు

**మొదటిపేజీ తరువాయి..** మార్చని విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ దృక్పథాన్ని వ్యక్తం చేసిన గవర్నర్, 2026-27 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశీయంగా వినియోగం బలంగా ఉండటం, పెట్టుబడులు పుంజుకోవడం ఆర్థిక వ్యవస్థకు సానుకూల అంశాలని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేస్తోంది. ఇక దేశ ఫారెక్స్ నిల్వల గురించి ప్రస్తావిస్తూ.. ఏప్రిల్ 3 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 696.1 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నాయని గవర్నర్ తెలిపారు. కీలక వడ్డీ రేట్లలో మార్పు లేకపోవడంతో గృహ, వాహన రుణాల ఈఎంఐలపై ప్రస్తుతానికి అదనపు భారం పడకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ నిర్ణయాల ద్వారా అటు రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, రవాణా మరియు ఇంధన రంగాల్లో దేశాన్ని స్వయంసమృద్ధి దిశగా తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

## ఆనాటి ఘటన ఇంకా వెన్నాడుతూనే ఉంది

**అకీరా నందన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు**

**ఇదే ర ఓజు గతేడాది మార్క్ శంకర్‌కు అగ్నిప్రమాదం**

**గతాన్ని తలచుకుని ఎమోషలన్ అయిని అన్నాలెజినోవా**

**అమరావతి, ఏప్రిల్8 :** ఈ రోజు తమ కుటుంబానికి ఎంతో ఎమోషనల్ డే అని పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అన్నారు. నేడు అకీరానందన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. సరిగ్గా ఏడాది క్రితం ఇదేరోజు సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాదంలో చిన్న కుమారుడు మార్క్ శంకర్ చిక్కుకోవడంతో తన కుటుంబం వణికిపోయిందని తెలిపారు.
మార్క్ ప్రాణాలతో బయటపడటం ఒక అద్భుతమని పేర్కొన్నారు. ఈరోజును ఎప్పటికీ మర్చిపోలేం.. ఎందుకంటే అకీరా పుట్టినరోజు. అతను ఎదుగుతున్న తీరును చూస్తుంటే మాకు చాలా గర్వంగా ఉంది. అతడు ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించి తెలుసుకుంటాడు. ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తితో ఉంటాడు. ఇక మరోవైపు గతేడాది ఇదే రోజు మార్క్ అగ్నిప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు. అందుకే ఈరోజు మేము మా ఇద్దరు అబ్బాయిల విషయంలో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. మార్క్‌కు ఇది నిజంగా పునర్జన్మ అని ఎమోషనల్ అయ్యారు. ఏడాది గడిచినా ఆ ప్రమాదంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. 10 ఏళ్ల వయసున్న ఓ చిన్నారి మరణానికి, 18 మంది పిల్లలు ఆసుపత్రి పాలవడానికి కారణం ఎవరో మాకు ఇప్పటికీ తెలియదు. దేవుడి దయ వల్ల మార్క్ ఆ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈరోజు అతను క్షేమంగా ఉన్నాడు. తను శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిపడుతుంటే ఆసుపత్రి బెడ్ పక్కన కూర్చొని బాధపడిన రోజులు నాకు ఇంకా గుర్తున్నాయి. ఏ తల్లికీ అలాంటి పరిస్థితి రాకూడదు. మార్క్‌తో పాటు 15 మంది పిల్లల్ని కాపాడిన కార్మికులకు నేను ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను. వాళ్లు నిజమైన హీరోలు అంటూ ఆ రోజును అన్నాలెజినోవా గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాదం ఫొటోలతో పాటు తాను తిరుమలలో తలనీలాలు ఇచ్చిన ఫొటోను కూడా పంచుకున్నారు.

# హైదరాబాద్‌లో తాగుబోతు డ్రైవర్ బీభత్సం: ముగ్గురు యువకుల దుర్మరణం

**హైదరాబాద్:** నగరంలోని హస్తినాపురం సాగర్ రోడ్డులో బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన ఓ వ్యక్తి సృష్టించిన బీభత్సానికి ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండటం కలిచివేస్తోంది.

వివరాల్లోకి వెళ్తే.. మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్ అదుపుతప్పి ప్రయాణిస్తూ, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని మరియు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మరో యువకుడిని బలంగా ఢీకొట్టాడు. ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, బాధితులను సుమారు వంద మీటర్ల దూరం వరకు కారు ఈడ్చుకుంటూ వెళ్లి, చివరకు పల్టీ కొట్టింది. ఈ ఘటనలో మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు శివ, సందీప్‌లతో పాటు మరో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు.

ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. తమ స్నేహితుల మృతికి కారణమైన డ్రైవర్‌ను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రస్తుతం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా విచక్షణారహిత డ్రైవింగ్‌కు బలికావడంపై స్థానికంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.

## ఇరాన్-అమెరికా కాల్పుల విరమణ: పశ్చిమాసియాలో సరికొత్త అధ్యాయం

అమెరికా మరియు ఇరాన్ దేశాల మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత సానుకూలంగా స్పందించారు. ఈ చారిత్రాత్మక పరిణామంపై తన 'ట్రుత్ సోషల్' వేదికగా ప్రకటన చేస్తూ, ప్రపంచ శాంతి స్థాపనలో ఇది ఒక గొప్ప సుదినమని ఆయన కొనియాడారు. ఇటీవలి యుద్ధ పరిస్థితుల వల్ల ఇరాన్ తీవ్రంగా నష్టపోయిందని, ప్రస్తుత కాల్పుల విరమణ ఆ దేశానికి పునర్నిర్మాణ దిశగా గొప్ప అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల రాకపోకలు పెరగబోతున్నాయని, దీనికి అమెరికా పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పశ్చిమాసియా ప్రాంతం ఆర్థికంగా పుంజుకుని, ఒక 'స్వర్ణయుగం' వైపు అడుగులు వేస్తుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మరోవైపు ఈ శాంతి ఒప్పందాన్ని ఆగ్నేయాసియా దేశమైన ఇండోనేషియా ఘనంగా స్వాగతించింది. దౌత్యపరమైన చర్చల ద్వారా ఎంతటి క్లిష్టమైన సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ పేర్కొన్నారు. ఇరు దేశాలు ఒకరి సార్వభౌమత్వాన్ని మరొకరు గౌరవించుకోవాలని సూచిస్తూ, ఈ ఒప్పందం ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు వారాల పాటు అమల్లో ఉండే ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ట్రంప్ ఒక భారీ విజయంగా అభివర్ణించారు. దీనివల్ల ఇరాన్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొంటాయని, భారీ ఎత్తున ఆర్థిక వనరులు చేకూరి ఆ దేశం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

## చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

**సిఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ రమణ లేఖ**

**హైదరాబాద్, ఏప్రిల్8 :** చేనేత రంగంలో ఏకీకృత టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ లేఖ రాశారు. పాత విధానంలోనే టీఎస్‌సీవో ద్వారా దుస్తులు కొనుగోలు చేయాలని కోరారు. మార్చి 11 న ఇచ్చిన జీవోను యథాతథంగా అమలు చేయాలని , విద్యార్థుల యూనిఫామ్ తయారీ కి సంబంధించిన 105 కోట్ల రూపాయల ఆర్డర్‌ను టీఎస్‌సీవోకు ఇవ్వాలన్నారు. వివిధ సంక్షేమ శాఖలకు అవసరమయ్యే దుస్తులను టీఎస్‌సీవో ద్వారానే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాకుండా, వేలాది కుటుంబాల జీవనాధారమని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని వెల్లడించారు. ఈ రంగాన్ని కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేనేత కళాకారులకు, కార్మికులకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు.గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ సంస్థలకు చేనేత వృత్తికి సంబంధించిన ఏ వస్తువు అవసరమైనా, రాష్ట్ర చేనేత సహకార సంస్థ ద్వారా చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు చేసే విధానం అమల్లో ఉండేదని పేర్కొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది

- భగత్ సింగ్, బట్ కేశ్వర్ దత్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- ఇల్లెందులో ఐఎఫ్టియు ప్రతిజ్ఞ దినం నిర్వహణ

ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ)
కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8ను ప్రతిజ్ఞ దినంగా పాటించాలని జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇల్లెందు బుగ్గవాగు సమీపంలోని భగత్ సింగ్ సెంటర్‌లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహాయకార్యదర్శి ఎం.డి. రాసుద్దిన్ మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంట్‌లో షహీద్ భగత్ సింగ్, బట్ కేశ్వర్ దత్‌లు పొగబాంబులు విసిరి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచారని గుర్తు చేశారు. అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక, ప్రజా పోరాటాలను అణచివేయడానికి నిర్బంధ చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించిందని తెలిపారు.




ప్రస్తుతం దేశంలోనూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పిడికెడు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని వారు విమర్శించారు. ఈ కోడ్లు కోట్లాది కార్మికుల హక్కులను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్ కేశ్వర్ దత్‌ల స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి లేబర్ కోడ్లను రద్దు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, నరాటి వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్, పల్లి సుధాకర్, బి. లాలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ముఖ్యమంత్రి హైన చేసిన వాక్యాలను వెనక్కు తీసుకోవాలి

- సిపిఎం నాయకులు వాక్యాలను తప్పుపట్టారు.

బోధన్ : ఏప్రిల్ 08 జన సంఘర్షణ
బోధన్ పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ముఖ్యమంత్రి పై చేసిన వాక్యాలను తప్పుపట్టారు. కేరళ ముఖ్యమంత్రి పిన్నార్రై విజయన్ నిరంతరం ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. అదే విధంగా ఆయన కృషి వల్ల విద్యా వైద్య రంగాల్లో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో సేవ చేస్తున్న ముఖ్యమంత్రి అని కొని అన్నారు. అటువంటి నాయకుడిపై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలా ప్రజల్ని ఎంతకాలం మోసం చేస్తారని అన్నారు. కేరళ ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర సంక్షేమం తప్ప మరో ఆలోచన లేదని అక్కడ అతి పేదరికంలో ఉన్న వారికి విద్య, వైద్య సౌకర్యాలు ఉపాధి , గృహ నిర్మాణం చేసి అత్యంత పేదరికం లేని రాష్ట్రంగా చేశారు అని తెలిపారు. అటువంటి మచ్చలేని మనిషి పైన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతు ... ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తారని ప్రజల అభివృద్ధి తమ అభివృద్ధిగా భావిస్తారని ఈ వాస్తవాలను తెలుసుకోవాలని, ఆయన తన వైఖరిమార్చుకోవాలని క్షమాపణలు చెప్పాలని చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వేషాల గంగాధర్, సీనియర్ నాయకులు ఎమ్ . గంగాధర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఇల్లందు, ప్రతినిధి (జన సంఘర్షణ)
ఇల్లందు ప్రాంతంలో ప్రజా సమస్యలను ప్రశ్నించే వేదికగా నిలిచిన “ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక” ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు మాజీ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణ్, లీగల్ అడ్వైసర్ దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి.





నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా నరేంద్రుల అను బాబు, అధ్యక్షులుగా పెద్దబోయిన రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కదారి నటరాజ్, ఉపాధ్యక్షులుగా షేక్ సలీం, కాపు సురేష్, కార్యదర్శిగా జహరా భీ, కోశాధికారిగా దొడ్డ రాజు, సహాయ కార్యదర్శులుగా ఈర్ల రవి కుమార్, దనకొండ రవి, కార్యవర్గ సభ్యులుగా పబ్బు శివ, సెంసాని వెంకటేష్, పబ్బు సురేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రోజుకు ఒక్క కొత్త చేప లాగా వలలో గాలం లాగా ఏసీబీకి చిక్కిన ఎంఈవో, ఉపాధ్యాయుడు

మహబూబాబాద్ /ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)
పాఠశాల హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ దొరికారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన గురువులే అడ్డదారి తొక్కారు. ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పాఠశాలలో లంచం ఇవ్వద్దు. గూడూరు మండలం అయోధ్యపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం రవికుమార్ ఎంఈవో గా కొనసాగుతున్నారు. అలాగే స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) జి.చంద్రమౌళి ఇన్‌చార్జి క్లర్క్‌గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరిని ఏసీబీ అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ విశ్రాంత ఉపాధ్యాయుడికి సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పదవీ విరమణ ప్రయోజన బిల్లులను తయారు చేసి, వాటిని ఏజీఏ కార్యాలయానికి పంపినందుకు వీళ్లు లంచం డిమాండ్ చేశారు.



**పాఠశాలలో లంచం :**

హెచ్ఎం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. ఈ మేరకు ఫిర్యాదుదారుడి నుంచి గూడూరు జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో రూ.15 వేల లంచం తీసుకుంటుండగా వరంగల్ యూనిట్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు.. పాఠశాలలోనే లంచం తీసుకుంటూ దొరకడం గమనార్హం.

**లంచం ఇవ్వద్దు :**

ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడం కోసం ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని కోరారు. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఏసీబీ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చని వివరించారు. ఫిర్యాదుదారుడి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# యాడారంలో చలివేంద్రం ప్రారంభోత్సవం

బీబీపేట్ ఏప్రిల్ 08 ( జన సంఘర్షణ )
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం యడారం గ్రామంలో మన ఊరు మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం బుధవారం ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సుధారాణి, పాలకవర్గం సభ్యులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుద్దాల రాజు ఉపనిర్వాహకులు పిడుగు కిషోర్, మాజీ సర్పంచ్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ.. వేసవిలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు దాహార్తి తీర్చడానికి అవసరమైన చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై దిశా కమిటీ సమీక్ష సమావేశం

ఇల్లెందు ప్రతినిధి: (జన సంఘర్షణ)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించారు.ఈ ముఖ్య సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని, వివిధ కేంద్ర పథకాల అమలు పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అలాగే ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పథకం లక్ష్యానికి అనుగుణంగా అమలు కావాలని, లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపరచడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఇక సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డేనియల్ పాల్గొని, పథకాల అమలులో ఉన్న సమస్యలు, పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను వేగవంతంగా అమలు చేయాలని ఆమె సూచించారు. ఈ దిశా కమిటీ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టత రావడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకం ఏర్పడింది.




# కలెక్టర్ చేతుల మీదగా రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఘనంగా ప్రారంభోత్సవం

నిజాంబాద్ కంటేశ్వర్/ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)
నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్లు నూతనంగా ఏర్పాటు చేసిన నిజాంబాద్ రూరల్ తాసిల్దార్ కార్యాలయం భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యాలయం లోని ఆయ విభాగాలను, సంబంధించిన, వసతులను, పరిశీలించారు. ప్రజల కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పూర్తి పారదర్శంకంగా సమరావతంగా సేవలు అందించాలని సూచించారు కలెక్టర్.



# ఆర్టీసీ డిపో మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా బాన్సువాడ డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలు

బాన్స్వాడ/ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)
ఆర్టిసి బాన్సువాడ డిపోలో గత 25 రోజులుగా డ్రైవర్లు సాజిద్, రియాజ్ లను విధులకు పంపకుండా బలవంతంగా డ్రైవర్, కండక్టర్ విధులు నిర్వహించాలని డిపో మేనేజరు తీవ్రమైనటువంటి ఒత్తిడిని సృష్టించారు. దీంతో తమకు ఆంగ్లము రాదని, కండక్టర్ పని మేము చేయలేమని వారు ఎంత మొత్తుకున్నా వినకుండా డ్రైవర్ విధులకు అనుమతించడం లేదు.దీంతో వారికి ఈనెల జీతంలో కోత విధించారు. కాగా వారు ఇది అన్యాయమని డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తారా మీరు అని ఆ డ్రైవర్లకు చార్జీ షీట్ ను జారీ చేయడం జరిగింది . దీంతో చేసేదేమీ లేక వాళ్లు బుధవారం నుండి రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు... నాలుగు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేస్తామని, అయినా యాజమాన్యం దిగిరాకపోతే పెళ్ళాం పిల్లలతో సహా ఆమరణ నిరాహార దీక్షను చేపడుతామని వారు హెచ్చరించారు. బుధవారం నిరాహార దీక్షలో డ్రైవర్ రియాజ్, ఎస్డబ్ల్యుఎఫ్ మాజీ రీజినల్ అధ్యక్షులు బి శంకర్ లు కూర్చున్నారు. మద్దతుగా డిపో కార్మికులు ఇతర యూనియన్ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారిపై ఆరబెట్టి వడ్లకుప్పను ఢీకొని గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నేడు మృతి

బోధన్ పెగడపల్లి/ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)
బోధన్ మండల్ పెగడపల్లి వద్ద రహదారిపై ఆరబెట్టి వడ్లకుప్పను ఢీకొని మూడు రోజుల కిందట గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నేడు మృతి చెందారు. రాత్రివేళ వడ్ల కుప్పలు కనిపించడం పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది గైర్హాజరుపై ఆందోళన





ఇల్లందు, ప్రతినిధి :(జన సంఘర్షణ)

కలెక్టర్ పర్యటన రోజున ఆసుపత్రిలో సిబ్బంది మొత్తం హాజరై దర్శనమిస్తుంటే, మరుసటి రోజే ఖాళీ కుర్చీలు కనిపించడం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. ఈ పరిణామం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్య వైద్య కేంద్రంగా ఉండాల్సిన ఈ ఆసుపత్రిలో సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. "నువ్వు ఒక రోజు – నేను ఒక రోజు" అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఇటీవల జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది అందరూ హాజరై ఉండగా, మరుసటి రోజే చాలా మంది గైర్హాజరు కావడం వెనుక అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు పెరుగుతున్న ఈ సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం రోగులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే మరొకసారి ఆసుపత్రిని పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని అక్షిత మీడియా యాజమాన్యం స్పష్టం చేసింది.

# మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్యాయత్నం

- పేకాట నిర్వహిస్తున్నాడని నిర్వాక్కున్ని చితక బాదిన ఎస్సై శ్రీధర్
- మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్యాయత్నం
- బాన్స్వాడ ఆసుపత్రిలో చికిత్స
- ఎస్సై తీరుపై కుటుంబ సభ్యుల మండిపాటు

బాన్స్వాడ ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)


పేకాట ఆడడం ఆ కుటుంబాన్ని చిన్న భిన్నం చేస్తుంది. సరే పేకాట ఆడుతుంటే వారిని పట్టుకువచ్చి, పోలీస్ స్టేషన్లో ఉంచి కోర్టుకు హాజరు పరిచాల్సిన, పోలీస్ బాస్ లు, పేకాట నిర్వహిస్తున్న వ్యక్తిని పట్టుకొని గ్రామంలో పదిమంది ముందు ఎస్సై శ్రీధర్ ఇష్టం వచ్చినట్లు కొట్టారు. తిరిగి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఇష్ట వచ్చినట్లుగా ఆ యువకుడ్ని చితక బాధడంతో ఎస్సై శ్రీధర్ తనను గ్రామంలో కొట్టడమే కాకుండా, పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విపరీతంగా కొట్టడంతో మనస్థాపానికి గురైన ఆ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. అపస్మార్క స్థితిలో పడియున్న ఆ యువకుడ్ని, బాన్స్వాడ ఆస్పత్రికి తరలించిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్స్వాడలో బుధవారం చోటుచేసుకుంది. విరాలోనికి వెళ్తేబాన్సువాడ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం మేరకు బాన్సువాడ పోలీస్ స్టేషన్ అధికారి శ్రీధర్, తమ సిబ్బందితో దాడి చేయగా అక్కడ పేకాట ఆడుతున్నా 15 మందిలో తొమ్మిది మంది దొరికాగా, మిగతా వారు పారిపోయారు. దొరికిన తొమ్మిది మంది పోలీస్ స్టేషన్ కు తీసుకొని రావడం జరిగినది . పోలీస్ స్టేషన్ లో పేకాట నిర్వహిస్తున్న హనీఫ్ నీ, పోలీస్ స్టేషన్ అధికారి శ్రీధర్ విపరీతంగా కొట్టడంతో మనస్థాపానికి గురై అనీఫ్ పురుగుల మందు సేవించి అపస్మార్క స్థితిలోకి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అనీఫ్కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాకి డ్రెస్సు ఉంటే సరిపోతుంది అనుకుంటున్నారు కొంతమంది పోలీస్ స్టేషన్ బాసులు, కొంతమంది కానిస్టేబుళ్లు. చట్టాన్ని తమ చేతులకి తీసుకొని ఇష్ట రాజ్యాంగ ప్రవర్తించడం పట్ల పోలీసుల పనితీరుపై కుటుంబ సభ్యులు తీవ్రంగా



మండిపడుతున్నారు. పేకాట ఆడితే పట్టుకొని కోర్టుకు హాజరు పరిచాల్సిన ఎస్సై శ్రీధర్ చట్టాన్ని తన చేతులకు తీసుకొని, ఆ యువకుడ్ని ఇష్టమొచ్చినట్లుగా చితిక బాధడంతో ఆయన కుటుంబ సభ్యులు ఎస్సై పనితీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రస్తుతం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నా నకు పాల్పడిన అనీఫ్ బాన్స్వాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ప్రజలతో ఫ్రెండ్గా ఉండాలని ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరొకవైపు డిజిపి శివధర్ రెడ్డి, పోలీసులకు సూచిస్తున్నప్పటికీ, కొంతమంది పోలీస్ స్టేషన్లో పనిచేస్తే బాసులు అవినీతికి చోటు కల్పిస్తూ, వారు అడిగినప్పుడల్లా డబ్బులు ఇవ్వకుంటే పేకాట స్థావరాలపై దాడులు చేస్తూ, పేకాట ఆడిన వారిపై విచకణ రహితంగా కొట్టడం పట్ల పోలీసుల బాసుల పనితీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని బలంగా బైక్ ఢీ... ముగ్గురు మృతి



కామారెడ్డి /ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)

ఆగి ఉన్న లారీని బైకు ఢీ కొనడంతో బైకుపై ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందిన సంఘటన మద్నూర్ మండలంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనుర్ గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాధాన్ని మిగిల్చింది. పెద్ద ఎక్లరా గ్రామానికి చెందిన నాగు (48), సతీష్ (17), జుక్కల్ మండలం నాగల్గావ్ గ్రామానికి చెందిన అశోక్ (24) మద్నూర్ మండల కేంద్రంలో కూలీ పనులు ముగించుకుని ఒకే బైక్పై ఇంటికి బయలుదేరారు. జాతీయ రహదారి 161 మెనుర్ సమీపంలోని లచ్చన్ గేట్ ప్రధాన రహదారిపై ఆపి ఉన్న లారీని ఢీకొట్టడంతో దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు సతీష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన నాగు, అశోక్లను స్థానికులు బాన్సువాడ ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే మృతి చెందారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నాగు, సతీష్ ఉన్నారు. రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న వారు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇంటి కోసం కష్టపడిన చేతులు ఇలా నిశ్చలంగా మారడంతో వారి కుటుంబాల రోదనలు హృదయాన్ని కలిచి వేస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత బాన్సువాడ ఇంచార్జ్ ఎన్నారై శశాంక్



కోటగిరి కొత్తపల్లి/ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)

కోటగిరి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త అయిన ఇట్టే హనుమాన్లు తండ్రి అయిన ఇట్టేసాయిలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి బాలేదు అని తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ తనవంతుగా ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బూత్ అధ్యక్షులు నాగరాజు , మండల అధ్యక్షుడు వేముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ పాల్గొన్నారు.

## ఈ సీజన్‌లో 90 లక్షల టన్నుల ధాన్యం కొంటాం

- మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ /ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)

తెలంగాణ : యాసంగి సీజన్‌లో 90 లక్షల టన్నుల వరి ధాన్యం సేకరించేందుకు 8,251 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 16 కోట్లకు పైగా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామని, సన్నరకాలకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. అన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మిల్లర్ల సమస్యలను కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తాం తెలిపారు.

# పైలట్ శిక్షణా సంస్థ విద్యార్థినిపై అత్యాచారం



హైదరాబాద్/ఏప్రిల్ 8/(జన సంఘర్షణ)

హైదరాబాద్ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పైలట్ శిక్షణా సంస్థ విద్యార్థినిపై అదే సంస్థ ఉద్యోగి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడిని కేరళంకు చెందిన నసీముద్దీన్గా గుర్తించారు. నసీముద్దీన్కు దమ్మాయిగూడకు చెందిన మరో ఉద్యోగి సల్మాన్ సహకరించగా, ఫొటోలు, వీడియోలు తీసి బెదిరించి పలుసార్లు అత్యాచారం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నసీముద్దీన్ను అరెస్టు చేశారు.

# 'ప్రజా పక్షం'గా ఇల్లందు ప్రెస్ క్లబ్ కొలువు!

- ఇల్లందు అక్షర పోరాటానికి కొత్త దళపతులు
- 'ప్రశ్నించే గొంతుక' అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్!




ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా నిలిచి, నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తే ఇల్లందు "ప్రశ్నించే ప్రజా గొంతుక" ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొలువుదీరింది. క్లబ్ బలోపేతమే ధ్యేయంగా జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కడారి నటరాజ్, మరియు ఉపాధ్యక్షుడిగా షేక్ సలీంలు ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సారథులు మాట్లాడుతూ.. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, వ్యవస్థలోని లోపాలను ఎండగడుతూ సామాన్యుడికి న్యాయం జరిగే వరకు పోరాడటమే తమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. ముఖ్యంగా, రవీందర్ యాదవ్ సారథ్యంలో క్లబ్ మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని, కడారి నటరాజ్, షేక్ సలీంల సమన్వయంతో జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజిక సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. పదిహేను మంది సభ్యులతో కూడిన ఈ పటిష్టమైన కమిటీ, అధికారులకు, ప్రజలకు మధ్య ఒక వారధిలా పనిచేయడమే కాకుండా, విధి నిర్వహణలో జర్నలిస్టులకు ఎదురయ్యే సవాళ్లపై గట్టిగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం జర్నలిస్టుల విధులకు ఆటంకం కలగకుండా సహకరించాలని కోరుతూ.. ఇల్లందు నియోజకవర్గ గళాన్ని రాష్ట్రస్థాయిలో వినిపించేలా ఈ నూతన కార్యవర్గం సమరశంఖం పూరించింది.

# పాల్వంచలో 'ప్రదర్శన'కే పరిమితమైన సిగ్నల్స్

- ముఖ్యమంత్రి వస్తేనే వెలుగుతాయా?




పాల్వంచ ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

పాల్వంచ నడిబొడ్డున గల అంబేడ్కర్ సెంటర్ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ కేవలం అలంకార ప్రాయంగా మారి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సరిగ్గా రెండు రోజుల ముందు హడావిడిగా ఏర్పాటు చేసిన ఈ సిగ్నల్ లైట్లు, ఆయన వెళ్లిన తర్వాత మళ్లీ కనుమరుగవ్వడం విడ్డూరంగా ఉంది. వారాలు గడుస్తున్నా ఈ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం రద్దీగా ఉండే ఈ జంక్షన్ వద్ద ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "మళ్ళీ ముఖ్యమంత్రి వస్తేనే ఈ లైట్లు వెలుగుతాయేమో" అంటూ ప్రజలు వేస్తున్న సెటైర్లు యంత్రాంగం వైఫల్యానికి పరాకాష్టగా నిలుస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా, వెంటనే ఈ సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పాల్వంచ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉమ్మడి ఖమ్మం గడ్డపై 'పసిడి' పంట

- ఆయిల్ పామ్‌తో రైతు ఇంట సిరుల పంట!



కొత్తగూడెం ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగు ముఖచిత్రం వేగంగా మారుతోంది. సంప్రదాయ పంటల సాగుతో నష్టాల ఊబిలో కూరుకు పోతున్న అన్నదాతకు 'ఆయిల్ పామ్' రూపంలో ఒక సరికొత్త ఆర్థిక విప్లవం కనిపిస్తోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, అధికారుల విస్తృత అవగాహన సదస్సుల పుణ్యమా అని ఉమ్మడి జిల్లా ఇప్పుడు ఆయిల్ పామ్ 'హబ్'గా రూపాంతరం చెందుతోంది. మార్కెట్లో వేల రూపాయలు పలికే మొక్కలను ప్రభుత్వం కేవలం 20 రూపాయలకే రాయితీపై అందిస్తుండటం సామాన్య రైతులకు వరంగా మారింది. ఇప్పటికే సుమారు 15 వేల మంది రైతులు ఈ సాగును ఎంచుకుని, తక్కువ పెట్టుబడితో స్థిరమైన, అధిక ఆదాయాన్ని పొందుతూ లాభాల బాటలో పయనిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతన్నలు కేవలం వరి, మిర్చిలకే పరిమితం కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న ఇలాంటి వాణిజ్య పంటల వైపు అడుగులు వేయడం జిల్లా వ్యవసాయ రంగంలో ఒక శుభపరిణామం. నీటి లభ్యత ఉన్న ప్రతి ఎకరా పసిడి గనిగా మారాలని, ఆయిల్ పామ్ సాగుతో ఖమ్మం జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నదే ఈ మార్పు వెనుక ఉన్న అసలు ఉద్దేశం.

# ఛార్జింగ్‌తో 'చావు' పిలుపు

◆ **ఫోన్ ప్రాణం పోస్తుందా.. తీస్తుందా?**



ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

అరచేతిలో ప్రపంచాన్ని చూపిస్తున్న స్మార్ట్‌ఫోన్.. అజాగ్రత్తగా ఉంటే మృత్యుపాశంగా మారుతుందనడానికి ఇల్లందు మండలం బొల్లినగర్‌లో జరిగిన ఘటనే నిదర్శనం. ఇంటర్మీడియట్ విద్యార్థి సిలివేరి అభిచంద్ర తన ఫోన్‌కు ఛార్జింగ్ పెడుతుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరినీ ఉలిక్కిపడేలా చేస్తోంది. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు, తన భవిష్యత్తును వెతుక్కునే లోపే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు యాదగిరి, సునీతలు గుండెలవిసేలా రోదిస్తున్నారు. నేటి డిజిటల్ యుగంలో ఫోన్ లేకుండా నిమిషం గడవని పరిస్థితి ఉన్నప్పటికీ, ఛార్జింగ్ సమయంలో చేసే చిన్న పొరపాట్లు ఎంతటి ఘోరానికి దారితీస్తాయో ఈ విషాదం స్పష్టం చేస్తోంది. నాసిరకం ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం, తడి చేతులతో స్విచ్‌లు వేయడం లేదా ఛార్జింగ్‌లో ఉండగా ఫోన్ వాడటం వంటివి నిండు ప్రాణాలను బలిగొంటున్నాయి. రేపటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం సమాజానికి తీరని లోటు. సాంకేతికతను వాడుకుందాం.. కానీ అది మన ప్రాణాలను వాడేసుకోకముందే అప్రమత్తమవుదాం.

# నోటీసులతో 'నోరు' నొక్కలేరు

◆ **ఎన్ఐఏ వేధింపులపై పోటు రంగారావు ధ్వజం!**



కొత్తగూడెం ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

ప్రజా గొంతుకను అణచివేయడమే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఖమ్మం కమ్యూనిస్ట్ నేత పోటు రంగారావుకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. దేశద్రోహం, ఉపా వంటి కఠిన చట్టాల కింద ఈనెల 22న హైదరాబాద్‌లోని మాదాపూర్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని డీఎస్పీ రాహుల్ తేజ జారీ చేసిన ఈ నోటీసులపై రంగారావు ఘాటుగా స్పందించారు. పాలక వర్గాల వైఫల్యాలను ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపడంలో భాగంగానే ఇటువంటి అక్రమ కేసులను బనాయిస్తున్నారని, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని భయపెట్టాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. పాలకుల అణచివేత ధోరణికి భయపడే ప్రసక్తే లేదని, ఈ నోటీసులపై అత్యున్నత న్యాయస్థానాల్లో న్యాయపోరాటం చేస్తూనే ప్రజాక్షేత్రంలో వారి ముసుగులను తొలగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రశ్న సజీవంగా ఉన్నంత కాలం నిర్బంధాలు దాన్ని ఆపలేవని, ఈ పోరాటం కేవలం తన వ్యక్తిగతమైనది కాదని.. భావప్రకటనా స్వేచ్ఛను కాపాడే ఒక చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు.

## గొంతు ఎండిపోతోంది.. పాలన నిద్రపోతోంది

ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)




ఎన్నికల వేళ హామీల జల్లు కురిపించే పాలకులు, వేసవి ఎండల్లో గొంతు ఎండుతున్న సామాన్యుడి ఆర్తనాదాలను మాత్రం విస్మరిస్తున్నారు. ఇల్లందు మండలం సీఎస్పీ బస్తీ పంచాయతీ పరిధిలోని దేవులపల్లి యాకయ్య నగర్ బస్తీ వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి ఎద్దడి దీనికి నిలువుటద్దం. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో బస్తీ ప్రజలు తమ ఖాళీ బిందెలతో సర్పంచ్ లావణ్యకు వినతిపత్రం అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా నిర్లక్ష్యమే సమాధానంగా వస్తోందని, చుక్క నీటి కోసం అల్లాడుతున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. వేసవి తీవ్రత దృష్ట్యా యాకయ్య నగర్ వాసులకు తక్షణమే శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఎం శ్రేణులు హెచ్చరించాయి. కనీస అవసరమైన మంచినీటిని కూడా అందించలేనప్పుడు.. అభివృద్ధి అన్న మాటకు అర్థమేముంటుంది అన్న ప్రశ్న ఇప్పుడు పాలకవర్గాన్ని ఆలోచింపజేస్తోంది.

## పైపులైన్ పరుగు తీసేనా.. సామాన్యుడి గ్యాస్ కష్టాలు తీరేనా?

◆ **ఫైళ్లు కదలాలి.. పైపులు పడాలి: గ్యాస్ ప్రాజెక్టుపై కలెక్టర్ సీరియస్!**

కొత్తగూడెం ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)



ఇంధన కష్టాలకు చెక్ పెడుతూ ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేయడమే లక్ష్యంగా చేపట్టిన సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం - భద్రాద్రి జిల్లాల మధ్య పైపులైన్ విస్తరణ పనుల్లో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సవాళ్లను సాకులుగా చూపకుండా, శాఖల మధ్య సమన్వయంతో అడ్డంకులను తొలగించాలని స్పష్టం చేశారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, 'సింగిల్ విండో' అనుమతులను సద్వినియోగం చేసుకుంటూ 24 గంటల్లోనే ఆటంకాలు తొలగిపోవాలని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత అంశంగా భావించాలని సూచించారు. అధికారులు కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పీఎన్‌జీ సరఫరాను త్వరితగతిన సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని కలెక్టర్ ఉద్ఘాటించారు.

# హన్మకొండ వేదికగా రైతు రణం

◆ **కేంద్రంపై విరుచుకుపడ్డ ఇల్లందు యువనేత ఈసం లక్ష్మణ్!**

ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలే లక్ష్యంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన సమర దీక్షలు ఐదవ రోజుకు చేరుకుని రాజకీయ సెగలు రేపుతున్నాయి. హన్మకొండలోని పోచమ్మ మైదానం సాక్షిగా జరుగుతున్న ఈ పది రోజుల పోరాటంలో భాగంగా, బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి తమ నిరసన గళాన్ని వినిపించాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ యువజన నాయకుడు ఈసం లక్ష్మణ్ తన ఆవేశపూరిత ప్రసంగంతో మరియు భారీ జన సమీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో వందలాది మంది అనుచరులతో తరలివచ్చిన లక్ష్మణ్, కేంద్రం తీరును తీవ్రస్థాయిలో ఎండగట్టారు. ముఖ్యంగా ఇండో-యూఎస్ ట్రేడింగ్ విధానం వల్ల దేశీయ రైతన్నల బతుకులు వీధిన పడే ప్రమాదం ఉందని, విదేశీ పంటల దిగుమతి మన వ్యవసాయ రంగాన్ని కుప్పకూలుస్తుందని ఈసం లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "అన్నదాతను అడవి పాలు చేస్తున్న మోదీ సర్కార్ తీరు మారకుంటే, ఇల్లందు గడ్డ నుంచే ఉద్యమ సెగలు ఢిల్లీ కోటను తాకుతాయి" అని ఆయన హెచ్చరించారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి గ్రామంలో రైతులకు ఈ 'చీకటి ఒప్పందాల' గురించి అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ వెంట ఇల్లందు, జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, సోషల్ మీడియా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షా శిబిరాన్ని జనసంద్రంగా




మార్చారు. సామాన్యుడి గొంతుకగా మారిన ఈ పోరాటం, కేంద్రం దిగివచ్చే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని లక్ష్మణ్ ఈ సందర్భంగా ప్రకటించిన తీరు యువ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## భద్రాద్రిలో కమనీయం.. 'రామ' కళ్యాణం!

భద్రాచలం ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)



దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల పుణ్య క్షేత్రంలో బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అర్చకులు, అనంతరం ఉత్సవ మూర్తులను బేడా మండపానికి వేంచేపు చేశారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సీతమ్మ వారి మెడలో రామయ్య తండ్రి మంగళసూత్ర ధారణ గావించే ఘట్టం భక్తులను పరవశింపజేసింది. భక్త రామదాసు నిర్మించిన ఈ దివ్య క్షేత్రంలో నిత్యం జరిగే ఈ కళ్యాణ వేడుకను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులు తరలివచ్చారు. కళ్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో ఆలయ ప్రాంగణమంతా 'శ్రీరామ' నామస్మరణతో భక్తిపారవశ్యంలో మునిగిపోయింది.

## నీరు 'వృథా'.. అధికారులు 'నిద్ర'

◆ **22వ వార్డులో పరిష్కారం లేని పైపులైన్ లీకేజీ!**

ఇల్లందు ఏప్రిల్ 09 (జన సంఘర్షణ)




ఇల్లందు మున్సిపాలిటీ 22వ వార్డు మార్గదర్శిని పాఠశాల పరిసర ప్రాంతాల్లో నెలల తరబడి కొనసాగుతున్న పైపులైన్ లీకేజీ సమస్య అధికారుల అలసత్వానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. అపురూపమైన తాగునీరు నిరంతరం వృథా అవుతూ, రోడ్డుపై మురుగునీటితో కలిసి ప్రవహిస్తుంటే అధికారులు మాత్రం 'మరమ్మతుల' పేరుతో నామమాత్రపు తంతు ముగించి చేతులు దులుపుకోవడం గమనార్హం. ఈ అస్తవ్యస్త పరిస్థితి వల్ల పాఠశాలకు వెళ్లే చిన్నారి విద్యార్థులు, స్థానికులు బురద గుంటల మధ్య నడవలేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఒకవైపు నీటి పొదుపుపై అవగాహన కల్పించాల్సిన యంత్రాంగం, కళ్లముందే వందలాది లీటర్ల నీరు వృథా అవుతున్నా కళ్లు మూసుకోవడంపై వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా కుంభకర్ణ నిద్ర వీడి, తాత్కాలిక తూతూమంత్రపు పనులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందే నిరసనకు దిగుతామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

# ఖర్గే వ్యాఖ్యలపై 'దోమల మహేష్' నిప్పులు

◆ **కాంగ్రెస్ పాక్ కనుసన్నల్లో నడుస్తోందా?**

ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)




అస్సాం ఎన్నికల ప్రచార పర్వంలో కాంగ్రెస్ అధినేత మల్లిఖార్జున్ ఖర్గే బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంస్థలపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్త రాజకీయ దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ బీజేపీ నేత దోమల మహేష్ కాంగ్రెస్ వైఖరిపై విరుచుకుపడ్డారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలి కానీ, శత్రు దేశమైన పాకిస్థాన్ గొంతుకతో కాంగ్రెస్ గొంతు కలవడం దేశ భద్రతకే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. కొద్ది రోజుల క్రితం పాక్ మంత్రి చేసిన వ్యాఖ్యలకు, నిన్న ఖర్గే చేసిన వ్యాఖ్యలకు మధ్య ఉన్న పోలికలను ఎత్తిచూపుతూ.. కాంగ్రెస్ పార్టీ భారతీయ పార్టీగా ఉందా లేక పాకిస్థాన్ ఏజెంట్‌గా మారిందా అని దోమల మహేష్ నిలదీశారు. ఖర్గే మాటలు కేవలం ఒక రాజకీయ పార్టీపై చేసినవి కావని, దేశ సంస్కృతిని కాపాడే హైందవ ధర్మ రక్షక సంస్థలపై మరియు కోట్లాది మంది హిందువుల మనోభావాలపై చేసిన దాడిగా ఆయన అభివర్ణించారు. దేశంలో కాంగ్రెస్ ఉనికి కోల్పోతోందన్న అసహనంతోనే ఖర్గే 'చంపండి' వంటి హింసాత్మక పదజాలాన్ని వాడుతున్నారని, ఇది వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని మహేష్ మండిపడ్డారు. విదేశీ తొత్తులుగా వ్యవహరించడం మానుకుని, దేశీయ మూలాలను గౌరవించేలా కాంగ్రెస్ తన నాయకత్వాన్ని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. "ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది సిద్ధాంతాలతో కానీ, ఇలాంటి విద్వేషపూరిత దాడులతో కాదు" అని స్పష్టం చేస్తూ, హిందూ సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి దిక్కుమాలిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని దోమల మహేష్ డిమాండ్ చేశారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడి స్థాయి నుంచి ఇలాంటి మతిభ్రమించిన మాటలు రావడం భారత ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన ఘాటుగా విమర్శించారు.

# భద్రాద్రి యువతకు 'అగ్నివీర్' అవకాశం

◆ **ఆర్మీలో కొలువులకు దరఖాస్తుల ఆహ్వానం!**

◆ **దేశ సేవకు భద్రాద్రి యువత నడుం బిగించాలి : ఇల్లందు బిజెపి నాయకుడు సందీప్ నాయుడు పిలుపు**

ఇల్లందు ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకం దేశ రక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు అని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అర్హులైన యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు బిజెపి నాయకుడు సందీప్ నాయుడు పిలుపునిచ్చారు. 2027 సంవత్సరానికి గానూ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**భారత సైన్యంలో భాగస్వాములు కావాలి:**

ఈ సందర్భంగా సందీప్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతంగా మారుతోందని, అగ్నివీర్‌గా ఎంపికైన యువతకు క్రమశిక్షణతో కూడిన జీవితం, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివిన యువకులు, 17 నుండి 22 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

**రిజిస్ట్రేషన్ గడువు గుర్తుంచుకోండి:**

జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపిన విధంగా.. ఈనెల 10.04.2026 లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా స్థానిక బిజెపి కార్యాలయంలో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సందీప్ నాయుడు కోరారు. ఇల్లందు నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో యువకులు అగ్నివీర్లుగా ఎంపికై, దేశ సరిహద్దుల్లో భారత్ మాత సేవలో తరించాలని ఆయన ఆకాంక్షించారు.



# వాడబలిజ నాయకుడుకి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకం

◆ ఎక్స్ వైస్ ఎంపిపి బొల్లె భాస్కర్

**ములుగు జిల్లా, కన్నాయిగూడెం, ఏప్రిల్ 08:** ములుగు జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా నా జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్కకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అలాగే నాపై నమ్మకం ఉంచి, నాకు ఈ బాధ్యతను అందించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా జిల్లాలో నాకు అవకాశం కల్పించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర పాషా, ఇన్చార్జి జాడి రాంబాబు కు కృతజ్ఞతలు. కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్ కే మహీమూద్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు అగ్గ నారాయణ, పీర్ల శ్రీనివాస్, ఆలం సంతోష్ బీసీ సెల్ జిల్లా నాయకులు, కటకం మల్లన్న, ఎస్ సి సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, ఎస్ టీ సెల్ అధ్యక్షులు దబ్బాగట్ల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం నాగేష్, యూత్ అధ్యక్షులు బోట నాగేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు, మైనార్టీ అధ్యక్షులు ఎస్కే యాకూబ్ పాషా, కోఆర్డినేటర్ ప్రభాకర్, మైల అధ్యక్షురాలు కొరగట్ల అనిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ప పగడయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాదాస్ రాజేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పొడేం రాణి, పొడేం శోభన్, ఆలం శశిధర్, జనగాం గంగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు నెంబర్లు మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు



అందరికీ, అదేవిధంగా ములుగు జిల్లాలో ఉన్నటువంటి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బాధ్యతను నేను ఒక గౌరవంగా మాత్రమే కాకుండా, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిస్వార్థంగా కృషి చేస్తాను. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాను. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధి కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్తతో కలిసికట్టుగా పని చేస్తూ పార్టీని మరింత బలంగా, ప్రజల హృదయాలలో నిలిపే దిశగా ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం గా పని చేస్తానని తెలియ జెసారు.

# ఇల్లెందు క్రికెట్ 'బ్రాండ్' వైఎంసీసీ



గోపాల్ రెడ్డి (కోచ్ )



సాయి (క్రీడాకారుడు)

◆ ఐదు దశాబ్దాల అజేయ సామ్రాజ్యం.. స్టేట్ టీమ్ అంటేనే మనోళ్లు!

**ఇల్లందు ఏప్రిల్ 07 (జన సంఘర్షణ)** అది కేవలం ఒక మైదానం కాదు.. వందలాది మంది క్రీడాకారుల కలలకు ప్రాణం పోసిన అక్షయ పాత్ర. అది కేవలం ఒక క్లబ్ కాదు.. ఐదు దశాబ్దాలుగా రాష్ట్ర, జాతీయ క్రికెట్ రంగాన్ని శాసిస్తున్న ఒక అజేయ క్రీడా సామ్రాజ్యం. అదే ఇల్లెందు యంగ్ మెన్ క్రికెట్ క్లబ్ (వై ఎమ్ సీ సి). 1975లో నాటి సీనియర్ క్రికెట్ దిగ్గజాల దూరదృష్టితో అంకురార్పణ జరిగిన ఈ క్లబ్, నేడు ఒక చరిత్రగా నిలిచింది. ఇల్లెందు నుంచి క్రీడాకారులు లేకుండా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు జరగడం అసంభవం అనే స్థాయికి ఈ క్లబ్ ఎదిగిందంటే, దాని వెనుక ఉన్న ఐదు దశాబ్దాల కఠోర శ్రమ, అంకితభావం అద్వితీయం. చరిత్రలో నిలిచిన మహనీయుల అండ.. పీఈటీల అద్భుత శిక్షణ! ఈ క్లబ్ ప్రస్థానంలో తొలినాళ్లలో దుర్గభయ్యా ఒక 'క్రీడా భీమా'లా నిలిచి, సుమారు 15 ఏళ్ల పాటు క్రీడాకారులకు ఆర్థిక వెన్నుదన్నుగా నిలిచారు. అనంతరం 1991లో 24 ఏరియా ప్రభుత్వ పాఠశాలకు పీఈటీగా వచ్చిన గోపాల్ రెడ్డి ఈ జట్టుకు కొత్త ఊపిరి పోశారు. ప్రతి ఏటా వేసవి సెలవుల్లో ఆయన అందించిన ఉచిత శిక్షణ, క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసింది.

ముఖ్యంగా 2006లో నరేష్ రెడ్డి నేతృత్వంలో (ప్రస్తుతం వారు బాలానగర్ ఏసీపీగా సేవలందిస్తున్నారు), శోభన్ అన్న ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్యాంప్ ఇల్లెందు క్రీడా చరిత్రలోనే అతిపెద్ద మైలురాయి. జిల్లాలో మరే క్రికెట్ అసోసియేషన్ కూడా చేయని విధంగా, వందలాది మందికి పూర్తి ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కోచింగ్ ఇవ్వడం వైఎంసీసీకి మాత్రమే సాధ్యమైంది. వరంగల్ వంటి క్రీడా ప్రాంగణాల్లో ఎప్పుడు అడుగుపెట్టినా, విజేతలుగా తిరిగి రావడం ఈ జట్టుకు వెన్నతో పెట్టిన విద్య.

**జాతీయ వేదికలపై ఇల్లెందు జెండా.. స్వర్ణ పతకాల రికార్డు!**

వైఎంసీసీ నుండి ఎదిగిన ఆణిముత్యాలు దేశవ్యాప్తంగా తమ సత్తా చాటారు: రాజేందర్ (2001): అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో తన అద్భుత ప్రదర్శనతో ఏకంగా గోల్డ్ మెడల్ (స్వర్ణ పతకం) సాధించి, ఇల్లెందు ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటారు.

హేమంత్ రెడ్డి: అండర్ 14, 16, 19 విభాగాల్లో ఏకంగా 6 సార్లు జాతీయ పోటీల్లో పాల్గొని, రాయుడు జట్టు సారథిగా సౌత్ జోన్ పోటీల్లో మెరిశారు.

సాయికుమార్: 2013లో జిల్లాలోనే అరుదుగా ఆల్ ఇండియా 'విజ్జి ట్రోఫీ'కి ఎంపికై ఒరిస్సా గడ్డపై ఇల్లెందు పేరును ఇనుమడింపజేశారు.

రఘు ఍ ఇంతియాజ్: అండర్ 19 మరియు అండర్ 16 విభాగాల్లో ఢిల్లీ వేదికగా జరిగిన జాతీయ పోటీల్లో రాణించారు.

సాయివంశీ: 2012లో అండర్ 14 జాతీయ స్థాయికి ఎంపికై అద్భుత ప్రతిభ కనబరిచారు.

అండర్ 16 రాష్ట్ర జట్టులో 11 మందిలో తొమ్మిది మంది వైఎంసీసీ వారే ఉండటం ఒక చెరిపేయలేని రికార్డు. సంపత్ కుమార్, సరోజ్ కుమార్ వంటి వారు కాకతీయ వర్సిటీ స్థాయిలో రాణించి, నేడు ఎందరో ప్రభుత్వ ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు.

**విజయాల పరంపర.. అజేయ వైఎంసీసీ!**

1981లో గుంటూరు రాష్ట్ర స్థాయి పోటీల నుంచి మొదలుకొని.. ఖమ్మం ఎన్టీఆర్ కప్, రెండు సార్లు భద్రాద్రి కప్, మహబూబాబాద్ రాష్ట్ర స్థాయి పోటీలు, వరుసగా కృష్ణసాగర్ కప్, మరియు స్తంభాద్రి కప్ వరకు వైఎంసీసీ సాధించిన ట్రోఫీలు ఈ జట్టు అజేయ శక్తికి నిదర్శనం.

**'సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్':**

అదే పరంపరను కొనసాగిస్తూ, ఈ ఏడాది కూడా వర్ధమాన క్రీడాకారుల కోసం వైఎంసీసీ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమవుతోంది.

తేదీ: ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు. సమయం: ప్రతిరోజు ఉదయం 6:00 నుండి 9:00 గంటల వరకు. వేదిక: 24 ఏరియా మైదానం, ఇల్లెందు.

జిల్లాలో ఎక్కడా లేని విధంగా అత్యుత్తమ కోచింగ్ పొందేందుకు యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం కింది నంబర్లను సంప్రదించగలరు: 9866224030, 7337507452, 9550165903, 8978320164.

ఇల్లెందు గడ్డపై క్రికెట్ చరిత్రను మరోసారి తిరగరాస్తూ, కొత్త తరం జాతీయ క్రికెటర్లను తయారు చేసేందుకు వైఎంసీసీ సర్వం సిద్ధం చేసింది!

**"ఆటతోనే భవిష్యత్తు.. క్రమశిక్షణే గెలుపు సూత్రం**



"చాలామందిలో క్రికెట్ ఆడితే సమయం వృథా అవుతుందనే ఒక అపోహ ఉంది. కానీ, క్రీడలు మనిషికి కేవలం ఆటను మాత్రమే కాదు, జీవితానికి అవసరమైన పట్టుదలను, క్రమశిక్షణను నేర్పుతాయి" అని వైఎంసీసీ ఆర్గనైజర్, ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రఘు స్పష్టం చేశారు. వైఎంసీసీ అందించిన శిక్షణ, క్రీడల పట్ల తనకు ఉన్న మక్కువ వల్లే తాను ఈరోజు ఒక ఉన్నత స్థితిలో ఉన్నానని ఆయన గర్వంగా చెబుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు బాసట

◆ ఎమ్మెల్యే రామారావు పటేల్

◆ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**తానురూ, మార్చ్ 8 (జన సంఘర్షణ)** పేదలకు వైద్య పరంగా సేవలు అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ లో నియోజకవర్గం లోని 144 మంది లబ్ధిదారులకు 35 లక్షల 50 వేల రూపాయల చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు 4వేల మందికి పైగా లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద సహాయం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవల కోసం 400 మందికి ఎల్. వో. సి లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలను ఆదుకోవడానికి తన నివాసం లో ప్రత్యేకంగా సీఎం సహాయ నిధి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిం ద న్నారు. విద్యా వైద్యం సాగునీరు అందించడం ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నానని అందులో భాగంగానే ముఖ్య మంత్రికి విన్నవించడంతో నియోజకవర్గానికి 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించుకోబోతున్నామన్నారు. బాసరలో అమ్మ వారి ఆలయానికి 225 కోట్లు రావడం ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, నియోజకవర్గంలో ఆసుపత్రుల అభివృద్ధి, 28 ప్యాకేజీకి నిధులు తెప్పించేందుకు కృషి చేస్తానని ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే తానూర్, కుభీర్ మండలాలు సస్య శామలంగా మారుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రితో పాటు పలువురు సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.



# వెల్లుట్లపేటలో ఘనంగా కుస్తీ పోటీలు



**ఎల్లారెడ్డి, ఏప్రిల్ -8(జన సంఘర్షణ )** మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొయ్యల వినోద రాజా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కుస్తీ పోటీదారులు, క్రీడాభిమానులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. టెంకాయ నుంచి మొదలైన కుస్తీ పోటీలు వెండి కడియం వరకు కొనసాగింది. పోటీల్లో యువకులు తమ ప్రతిభను ప్రదర్శించగా, ప్రేక్షకులు చప్పట్లతో ప్రోత్సహించారు. గ్రామంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు. ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ కు 11మంది విద్యార్థినుల ఎంపిక



**ఎల్లారెడ్డి, ఏప్రిల్ -8(జన సంఘర్షణ )** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎల్లారెడ్డి మొదటి సంవత్సరం నుంచి 11 మంది విద్యార్థినులు అజీమ్ ప్రేమ్ జి స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బీఎస్సీ ఎంపిసిస్ మొదటి సంవత్సరం నుండి కుర్మ దివ్య, దాసరి చరణ్య, అవుసుల భార్గవి , బీజెడ్‌సీ నుండి తోట అనురాధ, మాచ బోయిన వెన్నెల, నమ్మతోట పూజిత, ల్యాగల అఖిల, అద్దె అఖిల , కతూరి వాగ్నేయ ఎంపికయ్యారు. అలాగే బి.ఏ మొదటి సంవత్సరం ఓర్సు వైష్ణవి, బీఎస్సీ ఎంపిసి నుండి నాయక స్పందనలు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు విద్యార్థినులను అభినందించారు. అజీమ్ ప్రేమ్ జి స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థినులకు ప్రతి సంవత్సరానికి రూ. 30వేలు ఉపకార వేతనంగా లభిస్తాయి. వాటిని సెమిస్టర్ వారీగా విద్యార్థినుల చదువు కోసం అందిస్తారు. డిగ్రీలో మూడు సంవత్సరాలకు గాను ఒక్కొక్కరు రూ. 90వేలు అందుకుంటారు. తమ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాలికలకు రూ. 3,30,000 అందుతాయని గ్రామీణ ప్రాంతాల నిరుపేద కుటుంబాలకు చెందిన అమ్మాయిలకు చదువులో ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఎంపికలో భాగంగా ఈ సంవత్సరం తమ కళాశాల నుండి తొలి దశలో 11 మంది విద్యార్థినిలకు ఎంపిక చేసినందుకు అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ స్కాలర్షిప్ కు తమ కళాశాల నుంచి విద్యార్థినులు అధిక సంఖ్యలో ఎంపిక కావడం గర్వకారణం. ఎంపికైన అమ్మాయిలు ఈ డబ్బును తమ చదువు కొరకు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలి అన్నారు.అలాగే గత సంవత్సరం ఎంపికైన తమ కళాశాల సెకండ్ ఇయర్ మరియు ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులకు రూ. 24000 చొప్పున 32 మంది విద్యార్థినులు సంతూర్ ఉమెన్స్ రెనెవల్ స్కాలర్‌షిప్ లో బాగంగా 7,68,000 రూపాయలు విద్యార్థినులు అందుకున్నారు. అజీమ్ ప్రేమ్ జి స్కాలర్షిప్, సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ ఇన్‌చార్జ్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఈ సంవత్సరం 43 మంది బాలికలు ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం 43 మంది విద్యార్థినులు 2025-26 సంవత్సరం లో భాగంగా 1,098,000 రూపాయలు వచ్చయని తెలిపారు.విద్యార్థినులను అభినందించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణతో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రకాంత్ ఐ కే సి సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య , టీఎస్ కేసి సమన్వయకర్త జె శివకుమార్, అధ్యాపకులు డాక్టర్ బి అరుణ్ , కుమార్, ప్రభాకర్ రావు, నాగనీక, డాక్టర్ గంగా రెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ గోదావరి, సంతోష్, రాణి, శశిధర్, చంద్ర కాంత్, కళాశాల సూపరింటెండెంట్ వసంత లక్ష్మి, సంగీత, కీర్తి స్వప్న, సురేష్ రెడ్డి, దశరథం, మోహిన్, మై మూద్ లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

◆ బోధన్ పట్టణం ఆమ్దుపూర్ గ్రామంలో ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**బోధన్ : ఏప్రిల్ 08 జన సంఘర్షణ** బోధన్ డివిజన్ పరిధిలోని ఆమ్దుపూర్ సనాతన హిందూ బంధువుల ఆధ్వర్యంలో భక్తి భావంతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమ్దుపూర్, ఊటుపల్లి మండలం, ఎర్రాజుపల్లి, రాజీవ్ నగర్ తండా, సంగం, మినార్పల్లి, భవానిపేట్ తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బాలయోగ పిట్ల కృష్ణ మహారాజు (మల్లారం) పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు. విశిష్ట అతిథిగా సద్గురు మహాదేవ్ స్వామీజీ (గుడిమెట్) హాజరై భక్తి మార్గం గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, సనాతన హిందూ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాలు, పూజలు నిర్వహించారు. భక్తులంతా ఏకమై హనుమాన్ చాలీసా పారాయణం చేయడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. అన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



## ఉపాధిహామీ కూలీల సంఖ్యను పెంచాలి



**ఎల్లారెడ్డి, ఏప్రిల్ -8(జన సంఘర్షణ )**
ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ మంది కూలీలు పనులు చేసేలా చూడాలని ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. మండలంలోని హాజీపూర్ తాండ,లక్ష్మాపూర్ కొక్కొండ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి కోరారు. ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో ఉపాధి పనులు చేసేవారిని గుర్తించి అందరికీ పనులు కల్పించడంతో పాటు వారు చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బులను సకాలంలో అందించాలన్నారు. అనంతరం గ్రామాలలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఆయాగ్రాముల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

### కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, ఏప్రిల్8 :** ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

## కాలుష్య కాసారంగా బంజారా లేక్

### ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి పరిశీలన

### చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్

**హైదరాబాద్,ఏప్రిల్8 :** బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ఎ÷-లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మర్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటమునిగే ప్రమాదం ఉందని..ఆక్రమణదారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, కాలువలపై పూర్తి స్థాయి డేటా సేకరణకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రంగనాథ్.

## జలవిహార్‌లో ఆర్వో ప్లాంట్ పేలుడు

### ఇద్దరికి గాయాలు...ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్8 :** జలవిహార్ లో ఆర్వో ఎ÷-లాంట్ పేలుడు ఘటన కలకలం రేపింది. నీటిని సరఫరా చేసే ఆర్వో ఎ÷-లాంట్ ఒక్కసారిగా బ్లాస్ట్ అవ్వడంతో భయాందోళనకు గురయ్యారు సందర్శకులు. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జలవిహార్ కు నీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్ పేలింది. ఈ ఘటనలో ఎ÷-లాంట్ దగ్గర పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ధాటికి ఆర్వో ప్లాంట్ పరికరాలన్నీ తునాతునకలు అయ్యాయి. ఆర్వో ఫిల్టర్ లేదా కంప్రెషర్ లో అధిక ప్రెషర్ ఏర్పడడమే పేలుడుకు కారణమని భావిస్తున్నారు పోలీసులు. గాయపడిన ఇద్దరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.సమ్మర్ కావడంతో జలవిహార్ కు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటోంది... ఇలాంటి సమయంలో ప్రమాదం జరగడం పట్ల సందర్శకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే..ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

## రైల్వే పనులు చేస్తుండగా ప్రమాదం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్,ఏప్రిల్8 :** కాగజ్‌నగర్ పెద్దవాగు రైల్వే బ్రిడ్జి పనులు చేస్తుండగా కార్మికులకు ప్రమాదం జరిగింది. థర్డ్ లైన్ పనులు చేస్తూ కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పనులు చేస్తూ ప్రమాదవశాత్తూ జారిపడి బాక్స్ బ్రిడ్జ్‌లో ఇద్దరు కార్మికులు ఇరుక్కుపోయారు. ఒకరిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు తోటి కార్మికులు. బ్రిడ్జి మధ్యలోనే మరొకరు ఇరుక్కుపోయారు. అతన్ని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆ కార్మికుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# యువత భవితను చిదిమేస్తున్న గంజాయి భూతం

### గంజాయి ముఠా

### గుట్టురట్టు: ఇద్దరు అరెస్ట్, ఒకరు పరారీ!

**కొత్తగూడెం ఏప్రిల్ 08 (జన సంఘర్షణ)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో మత్తు పదార్థాల విక్రయదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. వేపలగడ్డలోని ధన్వంతరి కాలేజీ సమీపంలో నిషిద్ధ గంజాయిని విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో సుజాతనగర్ ఎస్సై రమాదేవి బుధవారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేపట్టి వారిని రిమాండ్‌కు తరలించారు.

**నిందితుల వివరాలు ఇవే:**
. షేక్ సమద్ యాకుబ్ పాషా: నివాసం - డ్రైవర్స్ కాలనీ, చాతకొండ, కొత్తగూడెం. . కుదురుబోయిన నరసింహారావు: తండ్రి నాగరాజు, నివాసం - దేగలమడుగు గ్రామం, సుజాతనగర్ మండలం.

వీరి వద్ద నుండి రూ. 7,580 విలువ చేసే 151.6 గ్రాముల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ కేసులో 'దొంగ కిరణ్' (శేషగిరి నగర్, కొత్తగూడెం) అనే మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**ఆలోచించాల్సిన విషయం:**
విద్యాసంస్థల పక్కనే ఖాళీ స్థలాలను అడ్డాగా చేసుకుని యువతను మత్తుకు బానిస చేయాలని చూడటం సమాజానికి ప్రమాదకర సంకేతం. పోలీసులు తమ వంతుగా అరెస్టులు చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ పరిసరాల్లో గంజాయి రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సామాజిక బాధ్యతను చాటుకోవాలి. మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును చిదిమేసుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పిడిఎస్ రైస్ పై సిసిఎస్ దాడులు





**బోధన్ : ఏప్రిల్ 08జన సంఘర్షణ**
నిజామాబాద్ సిపి పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ వాలి సార్ ఆధ్వర్యంలోమరియు సిబ్బంది బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బుధవారం రోజున పెగడపల్లి గ్రామంలోని శ్రీ రాఘవేంద్ర బిన్నీ రైస్ మిల్ నందు అందజా 450 క్వింటాళ్లు మరియు టాటా అపాచీ వాహనం నెంబర్ 16ౖ 0397 తదుపరి చర్య నిమిత్తం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ రూరల్ ఎస్ఎస్ఓ అప్పగించనైనదిరతనం కేసు దరబ్ చేసినట్లు తెలిపారు.

# సైబర్ మోసాలు బట్టబయలు

- బట్టబయలు చేసిన నిజాంబాద్ సిపి
- 9 మంది అరెస్ట్, ?152 కోట్ల లావాదేవీలు వెలుగులోకి
- నకిలీ పత్రాలతో బ్యాంక్ ఖాతాలు
- సైబర్ మోసగాళ్ల నెట్‌వర్క్ ఛేదించిన పోలీసులు

**బోధన్: ఏప్రిల్ 08,జన సంఘర్షణ**
నిజామాబాదు సి పి పి.సాయి చైతన్య, పర్యవేక్షణలో సైబర్ నేరాలపై పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ బుధవారం ఉదయం
నిజామాబాద్ జిల్లాలో ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సూచనల మేరకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టబడింది.
ఈ ఆపరేషన్‌ను ×ఎ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.
ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 9 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. గతంలో కూడా ఈ కేసుకు సంబంధించి 7 మందిని అరెస్ట్ చేశారు .
దర్యాప్తులో భాగంగా, కర్ణాటక బ్యాంక్‌లో తప్పుడు ధ్రువపత్రాలు
ఉపయోగించి అక్రమంగా కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేసి, వాటిని మధ్యవర్తుల ద్వారా సైబర్ మోసగాళ్లకు విక్రయిస్తున్న నెట్‌వర్క్‌ను పోలీసులు వెతికితీశారు.
ఈ నిందితులు ఫేక్ డాక్యుమెంట్స్‌తో బిజినెస్ అకౌంట్లు తెరిచి, వాటిని సైబర్ నేరాలకు ఉపయోగించే విధంగా అందించినట్లు గుర్తించబడింది. ఈ అకౌంట్ల ద్వారా కేవలం మూడు నెలల వ్యవధిలో సుమారు రూ. 152 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. మరికొంతమంది వ్యక్తులు ఇందులో ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. వారిని త్వరలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది. బ్యాంక్ అధికారులు కస్టమర్ ఇచిన ధ్రువ పత్రాలు సరిగా ధృవీకరించక అకౌంట్లు ఓపెన్ చేస్తున్నారు. అట్టి వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

### అరెస్ట్ చేసిన నిందితులు

మహమ్మద్ జామెల్ అహ్మద్ -- అర్సపల్లి
షేక్ షోయబ్ -- యడపల్లి
మహమ్మద్ సమీర్ -- నిజామాబాద్
భాను ప్రసాద్ -- బోధన్
మహమ్మద్ అర్బాజ్ -- బోధన్
బొగుడమీది వీరేశం - బోధన్
రహీమ్ అలీ -- నిజామాబాద్
అబ్దుల్ వాసిమ్ -- బోధన్
షేక్ సమీర్ -- బోధన్
షేక్ అహ్మద్ - నిజామాబాద్
షేక్ రహీం - నిజామాబాద్
షేక్ ఇఫ్తెఖార్ - రెంజల్
సబావత్ అశోక్ - రెంజల్

పైన పేర్కొన్న నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు పంపడం జరిగింది.
అభినందనలు: ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ హృదయపూర్వకంగా అభినందించారు.
ప్రజలకు సూచనలు
మీ బ్యాంక్ అకౌంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు ఇవ్వకండి లేదా అమ్మకండి.
ఓటిపి , పిన్, సి వి వి, వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోకండి.
తెలియని కాల్స్, లింక్స్, మెసేజెస్‌పై నమ్మకం పెట్టుకోకండి.
తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే ఆఫర్లను నమ్మకండి.
సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి లేదా ఝఝ.ఛఎవతీఛతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ? లో ఫిర్యాదు నమోదు చేయండి.
సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమైనది.
మీ పేరుతో లేదా ఇతరుల పేరుతో అకౌంట్లు ఓపెన్ చేసి అమ్మకండి.
తెలియని వ్యక్తుల నుండి ఫోన్ పే వంటి యాప్స్ ద్వారా డబ్బులు స్వీకరించవద్దు.
ఏ ,ఈ, పి , ఎస్, సేవలు అందించే వారు తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి.
అధిక కమిషన్ ఆశతో అనుమానాస్పద లావాదేవీలు చేయడం వల్ల మీ అకౌంట్ హోల్డ్‌లో పడే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరు ఆలోచించి సైబర్ నిర్రాల నుంచి దూరంగుండాలని ప్రజలకు కమిషనర్ తెలిపారు.

## తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జెఎసి యత్నం

### అడ్డుకున్న పోలీసుల..స్వల్ప ఉద్రిక్తత

**హైదరాబాద్, ఏప్రిల్8 :** తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమకారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు. పోలీసుల తీరుపై ఉద్యమకారుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందోళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

## గోవుల అక్రమరవాణాను అడ్డుకున్న వ్యక్తి

### కత్తులు, రాడ్లతో దాడి చేసిన దుండగులు

**హైదరాబాద్, ఏప్రిల్8 :** గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంద మల్లమ్మ చౌరస్తా వద్ద ఈ సంఘటన జరిగింది. గోవులను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి వాటిని అడ్డుకోవడానికి యత్నించాడు. ఈ క్రమంలో గోవుల వాహనం వెంట వచ్చిన కారులోని దుండగులు అతనిపై దాడికి దిగారు. కత్తులు, కర్రలు, రాళ్లతో ప్రేమ్ కుమార్‌పై ఏడుగురు వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ప్రేమ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. వారి నుంచి తప్పించుకుని గాయాలతో బయటపడిన బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. గోవుల అక్రమ రవాణా, దాడి ఘటనపై మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన ప్రేమ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
09 ఏప్రిల్ 2026

## ధర్మపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-అంకిటి సత్యం,కొండేటి మల్లయ్య**

**మాడుగులపల్లి:**



నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం ధర్మపురం గ్రామంలో నిడమనూరు ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త దశరథ, సహకార సంఘం సీఈఓ జానయ్య, సెంటర్ ఇన్చార్జి సైదిరెడ్డి, శివ మారయ్య, మాజీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, చింతరెడ్డి యాదగిరి రెడ్డి, స్థానిక నాయకులు రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అరూరి నరేష్

**మాడుగులపల్లి,:**



మాడుగులపల్లి మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ కార్యాల యంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, సర్పంచ్ ఆరూరి నరేష్ చేతుల మీదుగా అందజేశారు లబ్ధిదారు లైన ఇండ్ల వెంకటయ్య 1,24,000,కట్ట వెంకటరెడ్డి 60,000,తగుళ్ల శిరీష 32,500 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని,అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొంది అప్పుల పాలైన వారికి సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహ,కట్టా సిద్దార్థ్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ మాద్గుల జానకిరామ్ సుధీర్,గణేష్ రెడ్డి యాదగిరి,చలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**సర్పంచ్ ప్రవీణ్ ప్రకాష్ కిట్టు**

**తుంగారం పంచాయతీ ఆధ్వర్యంలో**

**చలివేంద్రాన్ని**

**ప్రారంభించిన సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ**

**చంద్రుగొండ :**



చంద్రుగొండ మండలం, తుంగారం గ్రామపంచాయతీ పరిధిలోని సెంటర్ నందు ఆటో స్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ప్రకాష్ కిట్టు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, గ్రామ పంచాయతీ వర్కర్లు పంచాయతీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో నూతన పెన్షన్‌లపై ఎమ్మెల్యే బండారి సమీక్ష

**-లబ్ధిదారులకు వెంటనే పెన్షన్‌లు అందించాలని అధికారులకు ఆదేశాలు**



**ఉప్పల్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాప్రా మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన పెన్షన్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్యాలయాన్ని సందర్శించి పెన్షన్ దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.ప్రజలతో నేరుగా మాట్లాడిన ఆయన, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్‌లు ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని, పెన్షన్ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంత వరకు భారతీయ జనతా పార్టీలోనే ఉంటా

- కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా
- భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తా
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్
- భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు







**కోరుట్ల:**

ప్రాణం ఉన్నంతవరకు భారతీయ జనతా పార్టీలోనే ఉంటానని కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మొదటిసారిగా కోరుట్ల కు విచ్చేసిన సురభి నవీన్ కుమార్ కు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మెట్పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పార్టీ శ్రేణులతో భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి కోరుట్ల పట్టణంలోని వారి ఇంటి వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల బస్టాండ్ అవుట్ గేట్ వద్ద కార్నర్ మీటింగ్లో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ అంటేనే, సామాన్య కార్యకర్తల పార్టీ అని, కార్యకర్తలు లేకుంటే ఏ... నాయకుడు లేడని, ఏ... కార్యకర్తకు కష్టం వచ్చినా, కుటుంబ సభ్యుడిగా తోడు నిలుస్తానని అన్నారు. చివరి శ్వాస వరకు కాషాయాన్ని విడిచేది లేదని ఎన్ని అడ్డంకులు ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ కోసం, ప్రజల కోసం, కార్యకర్తల కోసం పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు రెండవసారి బాధ్యత కల్పించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారి నివాసం వరకు పార్టీ శ్రేణులతో బైక్ ర్యాలీగా బయలుదేరారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించినందుకు బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ

## జానారెడ్డి కుటుంబంపై అవాకులు చవాకులు పేలితే సాగర్ ప్రజలే బుద్ధి చెప్తారు

**-పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య**

**ప్రజావారధి :**



నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాట్లాడారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ జానారెడ్డి కుటుంబం తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలోనూ, అటు చలకుర్తి నుంచి నేటి నాగార్జున సాగర్ నియోజకవర్గం వరకు జరిగిన అభివృద్ధిలో జానారెడ్డి గారి కుటుంబానిది కీలక పాత్ర అని మల్లయ్య అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిన చరిత్ర వారిదని కొనియాడారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన జానారెడ్డి గారిపై అవాకులు చవాకులు పేలడం నోముల భగత్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు.పదేళ్లలో మీరు చేసింది శూన్యం "మీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. అభివృద్ధి చేయలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నోముల భగత్ ఇప్పుడు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు" అని నిప్పులు చెరిగారు. భగత్ వైఖరిని సాగర్ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో వారే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో నిల్వనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం, స్థానిక సర్పంచ్ దశరథ నాయకులు సైదిరెడ్డి,భాస్కర్ రెడ్డి,శంకర్,వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 20సంవత్సరాలుగా వినియోగదారుల ఆదరణ పొందుతున్న నాగార్జున డెయిరీ..

**నాగార్జున డెయిరీతో యువతకు ఎంతో ఉపాధి..**

**జయశంకర్ భూపాలపల్లి లోని ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించిన నాగార్జున డైరీ సీఈఓ కృష్ణ ప్రసాద్..**

**వేసవిలో ఏజెంట్లు డిఆర్డినేషన్ గురికాకుండా వాటర్ బాటిల్లు అందజేత..**

**జయశంకర్/ భూపాలపల్లి :**



నాణ్యమైన పాలను,పాల ఉత్పత్తులను విక్రయిస్తూ 20సంవత్సరాలుగా, ఎంతోమంది యువతకు ఉపాధి కల్పిస్తూ నాగార్జున డైరీ వినియోగదారుల ఆదరణ పొందుతుందని నాగార్జున డెయిరీ సీఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన గొల్ల బుద్ధారం,రేగులగూడెం, కాటారం, గంగారం,ఘన్పూర్ తదితర ప్రాంతాల్లో సీఈవో కృష్ణ ప్రసాద్ పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ఏజెంట్లు,పాల అమ్మకదారులు,పార్లర్ నిర్వాహకులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఈవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నాగార్జున డైరీతో గత 21సంవత్సరాలుగా అనుబంధంగా ఉంటూ అహర్నిశలు సహకరిస్తున్న ఏజెంట్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఏజెంట్లు డిహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు నీళ్ల బాటిళ్లను కానుకగా అందించారు. అలాగే,పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పాల ప్యాకెట్లు,పెరుగు ప్యాకెట్లను ట్రక్ నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్లో నిల్వ చేయాలని,వినియోగదారులకు చేరేవరకు సరైన ఉష్ణోగ్రతను ఉంచాలని పలు ముఖ్య సూచనలు చేశారు.ఇక,కొంతకాలంగా కొన్ని కంపెనీలు నాసిరకం పాల ఉత్పత్తులను తక్కువ ధరలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వినియోగదారులు నాణ్యత ప్రమాణాలు ఉన్న మంచి పాల ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ శివకుమార్,ఏఎస్ఎంలు వెంకటేష్,రాకేష్, స్థానిక ఏజెంట్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయిని కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన సుజాతనగర్ ఎస్సై రమాదేవి

**సుజాతనగర్ :**



బుధవారం సాయంత్రం 3.35 గంటల సమయంలో సుజాతనగర్ ఎస్సై రమాదేవి, తన సిబ్బందితో కొత్తగూడెం కు చెందిన షేక్ సమద్ యాకుబ్ పాషా, సుజాతనగర్ మండలం దేగలమడుగు గ్రామానికి చెందిన కదురుబోయిన నరసింహరావు, అను ఇద్దరు వ్యక్తులు నిషిదిత గంజాయితో వేపలగడ్డ లో ధన్వశీతరి కాలేజ్ పక్కన ఉన్న గల ఖాళీ స్థలం లో ఉన్నారని విశ్వసనీయ సమాచారంతో వారిని పట్టుకున్నారు వారి దగ్గర నుండి =ం. 7580/ విలువ గల 151.6 గ్రాముల గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు, కేసు దర్యాప్తు చేసి నిందితులను ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టులో హాజరుపరిచారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు**

1) షేక్ సమద్ యాకుబ్ పాషా , డ్రైవర్స్ కాలనీ, చాతకొండ, కొత్తగూడెం

2) కుదురుబోయిన నరసింహారావు వా/శీ నాగరాజు, దేగల మడుగు గ్రామం సుజాతనగర్ మండలం

**పరారీలో ఉన్న నిందితుని వివరాలు**

1.కిరణ్ @దొంగ కిరణ్ R/o శేషగిరి నగర్,కొత్తగూడెం

కాబట్టి గంజాయి కొనడం అమ్మడం సేవించడం రవాణా చేయడం లాంటివి చట్టరీత్యా నేరం. గంజాయి కి సంబంధించి సమాచారం తెలిసిన తెలిపిన వారి రహస్యం గోప్యంగా ఉంచబడతాయి. ఈ సందర్భంగా చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సుజాతనగర్ ఎస్సై రమాదేవి ని తన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co